ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
శుక్రవారం | 16 అక్టోబరు , 2026 | పేజీలు : 5

## అబ్దుల్ కలాం ఆశయాలను ఆదర్శంగా తీసుకుందాం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** భారత మాజీ రాష్ట్రపతి, అణు శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 95వ జయంతి సందర్భంగా మిర్యాలగూడలోని అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధికి, యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడానికి అబ్దుల్ కలాం చేసిన విశేష కృషి చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్, ఎర్రబెల్లి దుర్గయ్య రజక, నక్క నాగరాజు ముదిరాజ్, ఎర్రబెల్లి నాగరాజు, బంటు జస్వంత్, రవి, సైదా నాయక్, నాగరాజ్, కోటి, లవన్, బాలా రాజ్, జస్వంత్, శ్రీలత, నందిని, భార్గవి, సునీత, రజిత, నాగలక్ష్మి పాల్గొన్నారు.

# తాగునీటి ఇబ్బందులు రాకుండా చర్యలు

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా శాఖల వారీగా పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో భూగర్భ జలాలు, తాగునీటి సరఫరా, రెవెన్యూ రీసర్వే, భూభారతి పెండింగ్ దరఖాస్తులపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. వర్షాకాలం ముగిసినప్పటికీ కొన్ని మండలాల్లో ఇప్పటికే వేసవిని తలపించేలా భూగర్భ జలమట్టాలు పడిపోయాయని తెలిపారు. నేరేడుచర్ల, నూతనకల్, ఆత్మకూర్(ఎస్), మద్దిరాల మండలాల్లో గ్రౌండ్ వాటర్ పరిమితికి మించి క్షీణించిందని, ఈ ప్రాంతాలపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. అనంతగిరి, తుంగతుర్తి, మేళ్లచెర్వు మండలాల్లో పరిస్థితి సాధారణంగా ఉన్నప్పటికి, ముందు జాగ్రత్త చర్యలు అవసరమన్నారు. సూర్యాపేట, చివ్వెంల, మునగాల, గరిడేపల్లి, పెన్‌పహాడ్, మోతె, చిట్యాల, కోదాడ తదితర మండలాల్లోనూ ప్రస్తుతం పొట్ట దశలో ఉన్న పంటల నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని నీటి యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆదేశించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఎక్కడా తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారులు, జిల్లా పంచాయితీ అధికారి, పంచాయితీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలున్న గ్రామాలు, వార్డులను గుర్తించి నివేదిక సమర్పించాలన్నారు. జిల్లాలో రెవెన్యూ రీసర్వే ప్రక్రియకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తహశీల్దార్లను ఆదేశించారు. ప్రతి మండలంలో రెండు రెవెన్యూ గ్రామాలను ఎంపిక చేసి రీసర్వే చేపడతామన్నారు. లైసెన్స్‌డ్ సర్వేయర్లు, సాంకేతిక శిక్షణ పొందిన రెవెన్యూ సిబ్బందితో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. పెండింగ్‌లో ఉన్న భూభారతి దరఖాస్తులను 60 రోజుల్లోగా పూర్తిస్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. జీఓ 59 కింద దాఖలైన దరఖాస్తుల ప్రక్రియను అక్టోబర్ ఆఖరు నాటికి పూర్తి చేయాలని గడువు విధించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, సిపిఓ కిషన్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని 36వ వార్డులో కౌన్సిలర్ షేక్ మన్సూర్‌బి ఫారూఖ్ ఆధ్వర్యంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం అన్నప్రసాదాన్ని భక్తులకు అందజేసి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధికి పెద్దపీట వేస్తుందని తెలిపారు. పురాతన దేవాలయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని గుర్తు చేశారు. సర్వమతాల సారం ఒక్కటేనని చాటి చెప్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా ప్రజాపాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాగయ్య, మురళి, మహేష్, రమేష్, శ్రీనివాస్ రెడ్డి, పిన్ని శ్రీనివాస్, పృథ్వి అయ్యప్ప, ఈశ్వర్ పాల్గొన్నారు.

# గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా సుంకరి భిక్షంగౌడ్

### ఉపాధ్యాయుల పిఆర్‌సి,పెండింగ్ బిల్లుల పరిష్కారం కోసం మరో ఉద్యమం : పిఆర్‌టియు ఎమ్మెల్సీ పింగిళి శ్రీపాల్‌రెడ్డి



**ప్రజాపక్షం/నల్లగొండ :** ఉపాధ్యాయులు,ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్‌లో మరింత ఉధృతంగా పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.నల్లగొండలోని జీఎం గార్డెన్‌లో గురువారం పీఆర్‌టియూ రాష్ట్ర సంఘం అధ్యక్షుడు పుల్గం దామోదర్‌రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన 6వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశానికి సుమారు 6 వేల మంది ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి తరలివచ్చిన ఉపాధ్యాయులతో నల్లగొండ పట్టణం పీఆర్‌టియూ జెండాలతో సందడిగా మారింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ పీఆర్‌సిఅమలు,పెండింగ్ బిల్లుల పరిష్కారం, అధికారంలోకి రాకముందు ఇచ్చిన హామీ మేరకు సీపీఎస్ రద్దు,ఈహెచ్‌ఎస్‌లో లోపాల సవరణ, గురుకులాలు, కేజీబీవీలు, మోడల్ స్కూళ్ల ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం శాసనమండలిలో పలుమార్లు తన గళాన్ని వినిపించానని తెలిపారు.ముఖ్యమంత్రి దృష్టికి కూడా సమస్యలను తీసుకెళ్లినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సెప్టెంబర్ 1న 35 వేల మంది ఉపాధ్యాయులతో ఇందిరాపార్క్ వద్ద భారీ ధర్నా నిర్వహించామని గుర్తుచేశారు.రాబోయే వరంగల్‌ఖమ్మంనల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్‌టియూ అధికారిక అభ్యర్థిగా రాష్ట్ర సంఘ ప్రధాన కార్యదర్శి సుంకరి భిక్షంగౌడ్‌ను సమావేశంలో ప్రకటించారు.ఉమ్మడి నల్లగొండ జిల్లాలో సుమారు 15 ఏళ్ల పాటు సంఘ అధ్యక్షుడిగా పనిచేసిన అనుభవం ఆయనకు ఉందని నాయకులు తెలిపారు. అభ్యర్థిగా తనను ప్రకటించిన ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డికి, రాష్ట్ర సంఘ నాయకత్వానికి సుంకరి భిక్షంగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, పీఆర్‌టియూ అధికార ప్రతినిధి వంగ మహేందర్ రెడ్డి,క్రమశిక్షణ సంఘం చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు పేరి వెంకటరెడ్డి, గుండు లక్ష్మణ్, జగన్మోహన్ గుప్తా, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు కాశం నారాయణరెడ్డి,ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి,అద్దంకి సునీల్,రోలకలు నాగయ్య పాల్గొన్నారు.

## పర్యాటక ప్రధాన రహదారిపై ప్రాణాంతక సూదులు

### సాగర్ కొత్త బ్రిడ్జి వద్ద వైద్య వ్యర్థాల కలకలం..

**ప్రజాపక్షం/నందికొండ:** నిత్యం పర్యాటకులు,స్థానికులు రాకపోకలు సాగించే నాగార్జునసాగర్ కొత్త బ్రిడ్జి ప్రధాన రహదారిపై వాడిన ఇంజక్షన్ సూదులు, రక్తపరీక్షలకు ఉపయోగించిన సూది పరికరాలను కుప్పగా పడేయడం కలకలం రేపింది.ప్రముఖ పర్యాటక ప్రాంతం కావడంతో నిత్యం పెద్ద సంఖ్యలో సందర్శకులు ఈ మార్గంలో సంచరిస్తుంటారు. ఇలాంటి ప్రాంతంలో వైద్య వ్యర్థాలను నిర్లక్ష్యంగా పడేయడం ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారుతుందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పొరపాటున సూదులు గుచ్చుకుంటే హెచ్ఐవీ,హెపటైటిస్‌బి, హెపటైటిస్‌సి వంటి రక్తం ద్వారా వ్యాపించే ఇన్‌ఫెక్షన్లు సోకే ప్రమాదం ఉంది.

**స్పందించిన మున్సిపల్ కమిషనర్**

సమాచారం అందుకున్న మున్సిపల్ కమిషనర్ కోటేశ్వరరావు,పర్యావరణ ఇంజనీర్ బాలాజీ వెంటనే స్పందించి వైద్య వ్యర్థాలను సురక్షితంగా తొలగించే చర్యలు చేపట్టారు. అయితే,ప్రజల భద్రతను ప్రమాదంలోకి నెట్టేలా వీటిని అక్కడ పడేసిన వారెవరన్నది తేలాల్సి ఉంది. సీసీ కెమెరాల దృశ్యాలను పరిశీలించి, వైద్య వ్యర్థాలను పడేసిన వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు.



## ఘనంగా బతుకమ్మ వేడుకలు

### నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ వేడుకలను జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ శాఖల భాగస్వామ్యంతో ఘనంగా నిర్వహిస్తున్నట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. బతుకమ్మ వేడుకల్లో భాగంగా కేంద్రంలోని ఎన్‌జీ కళాశాల మైదానంలో అక్టోబర్ 13 నుండి 18 వరకు వివిధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈనెల16న వైద్య ఆరోగ్య,జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి,యువజన సంక్షేమ శాఖ,మెప్మా,కార్మిక శాఖ,బార్ అసోసియేషన్, రోటరీ క్లబ్, రెడ్ క్రాస్,17నడీఆర్డీఏ,జిల్లా పంచాయతీ,ప్రణాళిక శాఖ,ఆర్టీసీ,మెప్మా,దేవాదాయ శాఖ,రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో,చివరి రోజైన 18న సద్దుల బతుకమ్మను అటవీ శాఖ, పోలీస్,ఎక్సైజ్,ఫైర్, రవాణా, మెప్మా, విద్యా శాఖ అన్ని ఇంజనీరింగ్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## రూ.2 రెండు లక్షల విరాళం

**ప్రజాపక్షం/మునుగోడు :** మండల కేంద్రంలోని లక్ష్మీదేవి గూడెంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయస్వామి దేవాలయ నిర్మాణానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి రూ.2 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. గురువారం ఈ మొత్తాన్ని దేవాలయ కమిటీ నిర్వాహకుల ఖాతాలో జమ చేశారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు,లక్ష్మీదేవి గూడెం గ్రామస్తులు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.గ్రామంలో భక్తుల చిరకాల కోరిక అయిన ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి ఎమ్మెల్యే పెద్ద మనసుతో విరాళం అందించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆలయ నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసి త్వరలో విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహిస్తామని కమిటీ సభ్యులు తెలిపారు.



## కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా అజిత్ రెడ్డి

**ప్రజాపక్షం/మోతె :** మండలంలోని కరకాయల గూడెం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూకల అజిత్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ప్రకటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అందించే ప్రతి పథకం ప్రతి ఒక్కరికి అందించాలని కోరారు. గ్రామ ఉపాధ్యక్షులుగా కోరుట్ల లక్ష్మి నారాయణ, కొండూరు వెంకన్న, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అంబాల వీరస్వామి, కార్యదర్శిగా యాతాకుల నర్సయ్య, బయ్య గంగరాజు, యూత్ అధ్యక్షులుగా షేక్ రహీమ్‌లను ఎన్నుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి ఈదయ్య, మామిడి వెంకటేశ్వర్లు, తుమ్మేటి అశోక్‌రెడ్డి, శ్రీను, సత్యం పాల్గొన్నారు.

## పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



**ప్రజాపక్షం/మునగాల:** ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో భాగంగా మునగాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి ఆధ్వర్యంలో పట్టభద్రుడైన ప్రతి ఒక్కరు ఓటు నమోదు చేసుకోవాలని అన్నారు. గురువారం మండల పరిధిలోని కృష్ణానగర్ గ్రామ సర్పంచ్ బేతం లలిత రామిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో పట్టభద్రుడై ఉన్న సరే మరల ఓటు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నర్రా నవీన్‌రెడ్డి, సురగాని భద్రాజీగౌడ్, జిల్లేపల్లి శ్రీనివాస్, గోపిరెడ్డి అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

## కట్ట మైసమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** పోచంపల్లి పెద్ద చెరువు కట్టపై నూతనంగా పునర్నిర్మాణం అయిన కట్టమైసమ్మ దేవాలయంలో నూతన అమ్మవారి విగ్రహప్రతిష్ఠాపన మహోత్సవం సందర్భంగా గురువారం భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి దేవాలయాన్ని సందర్శించి కొలువుదీరిన మైసమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు.సాక్షాత్తు ప్రకృతి స్వరూపమైన తల్లి ఆశీస్సులు ఉండాలని ప్రజలంతా సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పోచంపల్లి,జూలూరు సింగిల్‌విండో చైర్మన్ లపాక మల్లేష్ యాదవ్ కళ్ళెం రాఘవరెడ్డి చేనేత సహకార సంఘం అధ్యక్షులు లవకుమార్ పాల్గొన్నారు.



# అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటు హక్కును నమోదు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హులైన ప్రతి పట్టభద్రుడు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవడం బాధ్యతగా భావించాలని తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది కోరారు. గురువారం పట్టణంలోని 48వ వార్డులో వార్డు కౌన్సిలర్ వెలుగు వెంకన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉమ్మడి ఖమ్మంవరంగల్‌నల్లగొండ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్ల నమోదు సహాయ కేంద్రాన్ని వారు ముఖ్య అతిథులుగా ప్రారంభించి మాట్లాడారు. ఓటర్ల నమోదు ప్రక్రియపై పట్టభద్రులకు అవగాహన కల్పించడంతో పాటు, నమోదు సమయంలో అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు ఇలాంటి సహాయ కేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఓటును నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పట్టభద్రులను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముదిరెడ్డి రమణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీఉల్లా, వార్డు కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికే ప్రాధాన్యం



**ప్రజాపక్షం/నేరేడుచర్ల:** రైతుల సంక్షేమానికి ప్రాధాన్యమిస్తూ నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ అభివృద్ధికి కృషి చేస్తామని నూతన చైర్మన్ రంగినేని స్పందన రాజీవ్ అన్నారు. నేరేడుచర్ల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతనగా చైర్మన్‌గా రంగినేని స్పందన రాజీవ్, వైస్ చైర్మన్‌గా మునగాల భాస్కర్‌రెడ్డితో పాటు పాలకవర్గ సభ్యులు గురువారం ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. మున్సిపల్ చైర్మన్ కొణతం చిన్న వెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో నూతన పాలకవర్గ సభ్యులు బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా చైర్మన్ రంగినేని స్పందన రాజీవ్ మాట్లాడుతూ మార్కెట్ కమిటి పరిధిలో వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి కృషి చేయడంతో పాటు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటి సభ్యులను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెరిక కార్పోరేషన్ చైర్మన్ దొంగరి వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు సాముల శివారెడ్డి, హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాసగౌడ్, కోతి సంపత్‌రెడ్డి, నూకల సందీప్‌రెడ్డి, మోతిలాల్, గోపాల్‌నాయక్, సుబ్బారావు, పెండెం శ్రీనివాస్, రెండు మండలాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలలో నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



**ప్రజాపక్షం/నడిగూడెం:** దసరా పర్వదినం సందర్భంగా ఆర్‌స్వర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రస్థాయి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించారు. గురువారం టోర్నమెంట్‌ను కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వేపూరి తిరపతమ్మ సుధీర్, ఫౌండేషన్ వ్యవస్థాపకులు రేపాల రాకేష్, ఎస్ఐ తేజస్విని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మొక్క బిక్షపతి, స్థానిక సర్పంచ్ దున్న శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నైపుణ్యం కలిగిన క్రీడాకారులు ఉన్నందున వారిని ప్రోత్సహించేందుకు క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నడిగూడెం జూనియర్ కళాశాలలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టు భర్తీ చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. నగదు బహుమతులను ప్రకటించిన దాతలను అభినందిస్తూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పల్లెపు శ్రీనివాస్, నూనె నాగన్న, గుండు విజయ రామారావు, రేపాల పురుషోత్తం, కాసాని శివ, కాసాని వెంకన్న, వార్డు సభ్యులు, నిర్వాహకులు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# 59ఏళ్ల వయసులో పిహెచ్‌డి




**ప్రజాపక్షం/మునగాల:** చదువుతకు వయసుతో సంబంధం లేదని, పట్టుదల కృషి సంకల్పం ఉంటే ఏ వయసులోనైనా ఉన్నత శిఖరాలను అదిరోహించవచ్చని నిరూపించారు సూర్యాపేట జిల్లా మునగాల గ్రామానికి చెందిన అలుగుబెల్లి శ్రీనివాస రెడ్డి. అలుగుబెల్లి నారాయణరెడ్డిఅనంతమ్మ దంపతుల కుమారుడు శ్రీనివాసరెడ్డి 59 ఏళ్ల వయసులో మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లోని మాల్వాంచల్ యూనివర్శిటీ నుంచి మెడికల్ బయోకెమిస్ట్రీలో పిహెచ్‌డి పరిశోధనను విజయవంతంగా పూర్తి చేసి డాక్టరేట్‌ను అర్హత సాధించారు. 2023 జనవరి 5న పిహెచ్‌డి పరిశోధనకు రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆయన అదే సంవత్సరంలో జూన్‌లో నిర్వహించిన కోర్సు వర్క్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యారు. అనంతరం డాక్టర్ జయా జైన్ మార్గదర్శకత్వంలో పరిశోధనలు పూర్తి చేశారు. 2026 అక్టోబర్ 13న మాల్వాంచల్ యూనివర్శిటీలో నిర్వహించిన పబ్లిక్ వైవావోస్ పరీక్షల్లో తన పరిశోధనను విజయవంతంగా సమర్పించుకుని అక్టోబర్ 14న యూనివర్శిటీ నుంచి పిహెచ్‌డి ప్రొవిజనల్ డిగ్రీ ధృవీకరణ పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. దీంతో కుటుంబ సభ్యులు, స్నేహితులు శ్రీనివాసరెడ్డిని అభినందించారు.



## ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల వివాహాలకు ప్రభుత్వం అందిస్తున్న కళ్యాణలక్ష్మి , షాదీ ముబారక్ పథకాలు కొండంత ఆర్థిక భరోసానిస్తున్నాయని మిర్యాలగూడ శాసన సభ్యుడు బత్తుల లక్ష్మారెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పట్టణానికి చెందిన 150 మంది లబ్దిదారులకు మొత్తం రూ.1,50,17,400 విలువైన కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులను ఆయన అందచేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిలుకూరి సుధా బాలకృష్ణ, వైస్ చైర్‌పర్సన్ గుడిపాటి శిరీష నవీన్, స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## డ్రంగ్ అండ్ డ్రైవ్‌లో ముగ్గురికి జైలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారిలో ఇద్దరికి రెండు రోజుల జైలు శిక్ష, జరిమానా, ఒకరికి మూడు రోజుల జైలు శిక్ష, జరిమానా, మరో ముగ్గురికి జరిమానా సూర్యాపేట కోర్టు విధించినట్లు సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి తెలిపారు. సూర్యాపేట ట్రాఫిక్ పోలీస్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన ఆరుగురిని గురువారం కోర్టులో హాజరుపర్చగా ఆరుగురికి ప్రిన్సిపల్ జ్యుడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ గోపు రజిత తీర్పు వెల్లడించినట్లు వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే జరిమానాలతోపాటు జైలుకు వెళ్ళాల్సి ఉంటుందని హెచ్చరించారు. పోలీసులు చేసే వాహన తనిఖీలు ప్రజల ప్రాణరక్షణ కోసమే అని, ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు.

## యువత స్వయం శక్తితో ఎదగాలి



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** యువత స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని దేవరకొండ మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని సాగర్ రోడ్డులో విష్ణు కాంప్లెక్స్ ఎదురుగా లక్ష్మణ్ నూతనంగా ఏర్పాటు చేసిన శివ ఎలక్ట్రికల్ స్కూటీ షాపును ఆయన రిబ్బను కట్ చేసి ప్రారంభించారు. అనంతరం రవీంద్రకుమార్ మాట్లాడుతూ కాలుష్య రహిత, పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఎలక్ట్రికల్ వాహనాలను వినియోగదారులు వినియోగించడం వలన పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని అన్నారు. అనంతరం షాపు నిర్వహకులు లక్ష్మణ్ రవీంద్రకుమార్, బిఆర్ఎస్ నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు దస్యనాయక్, గౌరికుంటతండా సర్పంచ్ రమావత్ దీప్లానాయక్, గుమ్మడవెల్లి మాజీ సర్పంచ్ గుండెబోయిన లింగయాదవ్, రావుల వెంకటయ్య, అర్వపల్లి నర్సింహా, ఎర్ర యాదగిరి పాల్గొన్నారు.

## నష్టపరిహారం చెల్లించాలి

**ప్రజాపక్షం/మునగాల:** ఎల్‌నినో ప్రభావంతో ఎండిపోయిన పంట పొలాలకు నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి బుర్ర శ్రీరాములు డిమాండ్ చేశారు. గురువారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో ఎండిపోయిన పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునగాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. పంటలు ఎండిపోవడంతో సాగు చేసిన వరి పొలాల్లో పశువులకు మేత మేపాల్సిన దుస్థితి నెలకొందని పేర్కొన్నారు. రైతుల సంఘం అధ్యక్ష, కార్యదర్శి చందా చంద్రయ్య, స్టాలిన్‌రెడ్డి, కలకోవ సర్పంచ్ వెంకటాద్రి పాల్గొన్నారు.



## దుర్గమ్మ సన్నిధిలో పుష్ప

**ప్రజాపక్షం/నకిరేకల్:** దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నకిరేకల్ పట్టణంలోని 2, 9వ వార్డుల్లో ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని ప్రజాగాయని వేముల పుష్పక్క దర్శించుకున్నారు.ఈ సందర్భంగా అమ్మవారికి నిర్వహించిన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## యాదవ సంఘ భవన కోసం వినతి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** పందెనపల్లి గ్రామంలో యాదవ సంఘానికి కమ్యూనిటీ హాల్ మంజూరు చేయాలని ప్రభుత్వ విప్,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మాజీ సర్పంచ్ గద్దపాటి దానయ్య,మాజీ ఉపసర్పంచ్ గజ్జి రవి కోరారు.సందర్భంగా వినతి పత్రం అందజేశారు.గ్రామంలో వందకు పైగా యాదవ కుటుంబాలు ఉన్నాయని, సమావేశాలు నిర్వహించేందుకు వసతులు లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు.

## లలితా త్రిపురసుందరిగా అమ్మవారి దర్శనం



**ప్రజాపక్షం/నకిరేకల్:** పట్టణంలోని ఆదర్శనగర్ శ్రీ దుర్గాభవాని రుద్రాయత్‌లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారిని శ్రీ లలితా త్రిపురసుందరి దేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు కొట్టే కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా చేపట్టి అమ్మవారికి భక్తులు నివాళులర్పించారు. శుక్రవారం కుంకుమ పూజ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈకార్యక్రమంలో సాముల రాజ్యలక్ష్మి, శైలజ,చందన,నందిని,సుజాత,లక్ష్మి,ధనలక్ష్మి,పారిజాత,సుధ తదితరులు పాల్గొన్నారు.

## ధనమ్మ మృతికి నివాళిలు

**ప్రజాపక్షం/నకిరేకల్:** నకిరేకల్ పట్టణానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు,మాజీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దికొండ దనమ్మ మృతి దేహానికి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దైద రవీందర్ పూలమాల వేసి,కాంగ్రెస్ జెండా కప్పి నివాళులర్పించారు. అనంతరంఅంత్యక్రియల నిమిత్తం రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు.ఈకార్యక్రమంలో నకిరేకల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గార్లపాటి రవీందర్ రెడ్డి,ఎద్దు వెంకన్న,వాడపల్లి రమేష్ పాల్గొన్నారు.



# నాగేశ్వరరావు ఆశయ సాధనకు కృషి చేయాలి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేశ్వరావు ఆశయాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం దామరచర్ల మండలం కెతావాత్ తండాలో నిర్వహించిన నాగేశ్వరరావు దిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. నిజాయితీగా తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించేందుకు నాగేశ్వరరావు చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. అంచలంచెలుగా పదోన్నతులు పొంది తాను పనిచేసిన శాఖలో మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించారని గుర్తుచేశారు. ఈ దుఃఖ సమయంలో నాగేశ్వరరావు కుటుంబానికి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి సభ్యులు కేతవాత్ శంకర్ నాయక్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడి, మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు, బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్ పాల్గొన్నారు. అలాగే అధికారులు గోపీనాథ్, డాక్టర్ జగేంద్ర కుమార్, కేశవనాయక్ పాల్గొన్నారు.

# సమగ్ర నివేదిక విడుదల చేయాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు, విద్యుత్ రంగానికి గుండెకాయ లాంటి సింగరేణి సంస్థలో లాభాలు తగ్గడానికి గల కారణాలపై ప్రభుత్వం సమగ్ర నివేదిక విడుదల చేయాలని రాష్ట్ర మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు డిమాండ్ చేశారు. మిర్యాలగూడ పట్టణంలో గురువారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఆయన మాట్లాడారు. సింగరేణి సంస్థ ఆర్థిక వివరాలను, ఆడిట్ నివేదికలను ప్రభుత్వం ప్రజలకు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు.పన్నులకు ముందు లాభం (పీబీటీ), పన్నుల అనంతర లాభం (పీఏటీ), ప్రొవిజన్లు, ఇతర కేటాయింపుల వివరాలను బయటపెట్టాలని స్పష్టం చేశారు. కార్మికులకు చెల్లించే లాభాల వాటాను పెంచడంపై పునఃపరిశీలన చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహ రెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, ఎం.డి.



యూసుఫ్, జొన్నలగడ్డ రంగారెడ్డి, ఎం.డి. ఇలియాస్ ఖాన్, ధనావత్ బాలాజీనాయక్, నామిరెడ్డి కరుణాకర్‌రెడ్డి, ఎం.డి. మగ్దూంపాషా, అంగోతు హాతిరాం నాయక్, ఎం.డి.మాజిద్, కుర్రా శ్రీనునాయక్, దీపిక విజయ్, గుడిసె దుర్గా ప్రసాద్, తిరుమలగిరి వజ్రం, పునాటి లక్ష్మీనారాయణ, పీసీకే ప్రసాద్, వడ్డేపల్లి శ్రీనివాస్, చిర్ర మల్లయ్య యాదవ్ పాల్గొన్నారు.

# రెండు ఇళ్లలో చోరీకి యత్నించిన దొంగలు



**ప్రజాపక్షం/నేరేడుగొమ్ము;** నేరేడుగొమ్ము మండల పరిధిలోని పేర్వాల గ్రామానికి చెందిన తుమ్మలపల్లి సురేందర్‌రెడ్డి భార్య శ్రీలతతో కలిసి గత రెండు నెలల క్రితం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న తమ కుమారుడి వద్దకు వెళ్ళారు. దసరా పండుగ సందర్భంగా రెండు నెలల తర్వాత బుధవారం సాయంత్రం తిరిగి వారింటికి వచ్చారు. ఈ క్రమంలో ఇంటికి వేసిన తాళం లేకపోవడంతో అనుమానం వచ్చి ఇంట్లోకి వెళ్ళి పరిశీలించగా ఇంట్లోని వస్తువులు చిందరవందరగా పడి ఉండడం, బీరువా లాకర్ పగలగొట్టిన ఆనవాళ్లు కనిపించడంతో నేరేడుగొమ్ము పోలీస్‌స్టేషన్‌లో తుమ్మలపల్లి సురేందర్ రెడ్డి ఫిర్యాదు చేయడం జరిగింది. ఇంట్లో ఎటువంటి విలువైన వస్తువులు అపహరణకు గురికాలేదని తెలిపారు. సురేందర్‌రెడ్డి ఇంటి పక్కన గల కంచర్ల శ్రీనివాస్ రెడ్డి ఇంట్లో కూడా ఇదే తరహాలో వస్తువులు చిందరవందరగా పడి ఉండడాన్ని గుర్తించారు. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నాగేంద్రబాబు ఘటన స్థలానికి చేరుకొని పూర్తి వివరాలు సేకరించారు. ఈసందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు ఇళ్లకు తాళాలు వేసి ఊర్లలోకి వెళ్లే సమయాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.

# ప్రతిభకు ప్రోత్సాహం..పతకాలతో సత్కారం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** విద్యార్థుల్లో పోటీతత్వాన్ని పెంపొందించి,ప్రతిభాపాటవాలను వెలికితీసేందుకు స్వర్ణ పతకాలు ప్రేరణగా నిలుస్తాయని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె.అంజిరెడ్డి అన్నారు.ప్రపంచ విద్యార్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన ద్వితీయ స్వర్ణ పతక ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థుల్లో శ్రద్ధ తగ్గడంతో చదువుల నాణ్యత దెబ్బతింటోందని, ఉత్తీర్ణత,మార్కులు సాధిస్తున్నప్పటికీ విశ్లేషణా సామర్థ్యంలో లోపాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు.డిగ్రీ ప్రథమ సంవత్సరం నుంచే పోటీతత్వాన్ని పెంచేందుకు కళాశాలలో మూడు స్వర్ణ పతకాలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. దాతలు మరింత మంది ముందుకొచ్చి విద్యార్థులను ప్రోత్సహించాలని కోరారు. తెలంగాణ సారథి గాయని నిర్మల ఆలపించిన పాటలు అలరించాయి.




కళాశాల టాపర్లు నందిని, శ్రావణి, నవ్యతోపాటు బెల్లి ఎడ్యుకేర్ గ్రాండ్ టెస్ట్ విజేతలకు అతిథులు స్వర్ణ పతకాలు, బహుమతులు అందజేశారు.ఈకార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు ప్రొఫసర్ బెల్లి యాదయ్య అధ్యక్షత వహించగా, వైస్ ప్రిన్సిపాల్ నాగు,అధ్యాపకులు ప్రవీణ్‌రెడ్డి,శ్రీనివాసాచారి,శ్రీనివాస్,హరిత,మధుసూదన్‌రెడ్డి,నర్సింహాచారి,రవీందర్, ఉపేందర్, ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.



## ధ్యానంతో శరీర,మానసిక రుగ్మతలు దూరం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ధ్యానంతో శరీర,మానసిక రుగ్మతలు దూరమవుతాయని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు.పోచంపల్లి పట్టణంలోని ది పోచంపల్లి స్పిరిచ్యుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన ధ్యాన మందిర పిరమిడ్ నిర్మాణానికి గురువారం భూమిపూజ,శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి జీవితంలో ప్రతీ ఒక్కరికీ మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని తెలిపారు.ఒత్తిడిని తగ్గించి ఏకగ్రతను పెంపొందించుకోవడానికి దోహదం చేస్తుందని అభిప్రాయపడ్డారు. ధ్యాన మందిర నిర్మాణం కోసం ఒక ఎకరం భూమిని దానం చేసి మెరుగు గోపాల్ యాదవ్ తన దాతృత్వాన్ని కొనియాడుతూ అభినందించారు. ఈకార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పోచంపల్లి,జూలూరు సింగిల్‌విండో చైర్మన్ లు పాక మల్లేష్ యాదవ్ కళ్ళెం రాఘవరెడ్డి చేనేత సహాకార సంఘం అధ్యక్షులు భారత లవకుమార్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.

## కరువు పరిస్థితులను అధిగమించేందుకు కట్టుదిట్టమైన చర్యలు



**ప్రజాపక్షం/భుదాన్ పోచంపల్లి:** ఎల్ నినో ప్రభావంతో తీవ్రకరువు సంకేతాలు ఎదువుతున్న నేపథ్యంలో ముందస్తుగా గడ్డు పరిస్థితును అధిగమిచేందుకు అన్ని రకాల కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు.మున్సిపల్ కార్యలయంలో ప్రజలకు అమలవుతున్న సంక్షేమపథకాలపై గురువారం సమీక్షాసమావేశంలో తన పాలకవర్గంతో కలిసి వర్షాభావ పరిస్థతుల నేపథ్యంలో విద్యుత్ సరఫరా,మంచినీరు,సాగునీరు అందించే అంశాలపట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగాఇందిరమ్మ ఇళ్ళ మంజూరు,పెన్షన్‌ల పంపిణి, ప్రజలకు అందుతున్న సంక్షేమపథకాల ఫలాలు సకాలంలో అందేల చూడటం ,స్థానిక సమస్యలను గుర్తించి పరిష్కారానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు పోచంపల్లి,జూలూరు సింగిల్‌విండో చైర్మన్ లు పాక మల్లేష్ యాదవ్ కళ్ళెం రాఘవరెడ్డి చేనేత సహాకార సంఘం అధ్యక్షులు భారత లవకుమార్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సామ మధుసూదన్ రెడ్డి పట్టణ,మండల అధ్యక్షులు వంగూరి పాండు ఉప్పునూతల వెంకటేష్ పాల్గొన్నారు.

## దాసరి నెమలిపూర్- చెరుకుపల్లి వరకు బస్సు నడపాలి

**ప్రజాపక్షం/డిండి;** తాటికోల్, దాసరి నెమలిపూర్, ఖానాపూర్ మీదుగా చెరుకుపల్లి వరకు బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం దేవరకొండ ఆర్టిసి డిపో మేనేజర్ దాసరి నెమలిపూర్ గామస్తులు వినతి పత్రం అందజేశారు. బస్సు సౌకర్యం లేక విద్యార్థులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, మధ్యాహ్నం సమయంలో ప్రజలకు అనుకూలంగా బస్సు ఏర్పాటు చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సలహాదారు షేక్ బషీర్, గ్రామ ప్రజలు జహంగీర్‌అలీ, ఎబివిపి రాష్ట్ర నాయకులు హనుమాన్ తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో మాజీ ఎంపిటిసికి తీవ్ర గాయాలు

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండలం గాగిలాపురం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి రామకృష్ణారెడ్డి రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. దేవరకొండ నుండి గాగిలాపురం బైక్‌పై వెళుతుండగా దేవరకొండ సమీపంలో డిసిఎం వాహనం ఢీకొట్టడంతో తల ముందు భాగంలో, కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. తక్షణమే దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎంఎల్‌ఏ బాలునాయక్ ఆసుపత్రికి చేరుకొని రామకృష్ణారెడ్డిని పరామర్శించి మెరుగైన వైద్యం అందించేందుకు వైద్యులతో మాట్లాడి, ఎంఎల్‌ఏ చొరవతో 108 అంబులెన్స్‌లో హైదరాబాద్‌లోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించేలా చర్యలు తీసుకున్నారు.

## వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను అందించాలి

**ప్రజాపక్షం/గుండాల;** వ్యవసాయానికి నాణ్యమైన విద్యుత్‌ను నిరంతరం అందజేయాలని గుండాల మండల మాజీ జెడ్పీటిసి మందడి రామకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మండల కేంద్రంలో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారంలోఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయానికి సక్రమంగా విద్యుత్‌ను సరఫరా చేయకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సాగు నీరు అందక, విద్యుత్ సరఫరాల అంతరాయాలు ఏర్పడడంతో పొట్టదశలో ఉన్న పంటలు ఎండిపోయే పరిస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంటలకు కీలకమైన దశలో వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయడం అత్యంత ముఖ్యమని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరుగా నమోదు చేసుకోవాలి

**ప్రజాపక్షం/చందంపేట;** బిజెపి ఎంఎల్‌సి ఎన్‌రోల్‌మెంట్ మండల కన్వీనర్ పాత్లావత్ అంజినాయక్, కో కన్వీనర్ జింకల శ్రీశైలం ఆధ్వర్యంలో గురువారం చందంపేట ఎంపిడివో కార్యాలయం, ప్రభుత్వ ఆసుపత్రి ఉద్యోగులను కలిసి పట్టభద్రుల ఎంఎల్‌సి ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు వినోదాచారి మాట్లాడుతూ అర్హులైన పట్టభద్రులందరూ నవంబర్ 06లోపు ఎంఎల్‌సి ఓటరుగా నమోదు చేసుకోవాలని కోరారు. ఈ నాయకులు సంతోష్‌రెడ్డి, హరినాయక్ పాల్గొన్నారు.

## గుండెపోటుతో వీరభద్రం మృతి

**ప్రజాపక్షం/వేములపల్లి :** మండలంలోని ఎన్‌ఎస్‌పి క్యాంపుకు చెందిన రాచూరి వీరభద్రం బుధవారం అర్ధరాత్రి గుండెపోటుతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రేగటి రవీందర్ రెడ్డి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య,మాజీ ఎంపీటీసీ రావు ఎల్లారెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు పుట్టల వెంకన్న, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకులు వినోద్ పాల్గొన్నారు.



## దేవత్ పల్లిలో వీబీజీ రామ్‌జీ పనులపై సమీక్ష



**ప్రజాపక్షం/నాంపల్లి :** ఎల్ నినో ప్రభావం వల్ల అడుగంటుతున్న భూగర్భ జలాలను కాపాడుకోవాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి వై. శేఖర్ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని దేవత్ పల్లి గ్రామ పంచాయతీలో వీబీజీ రామ్‌జీ పనులను పరిశీలించి,గ్రామ పంచాయతీ కార్యాలయంలో సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావం వల్ల భూగర్భ జలాలు అడుగంటి నీటి సమస్య ఏర్పడుతుందన్నారు. ప్రతి గ్రామంలో కొత్త పనులు గుర్తించి ఎస్టిమేషన్ వేసి పనులకు మంజూరు తీసుకొని, దసరా తర్వాత ప్రతి గ్రామ పంచాయతీలో 50 మంది కూలీలకు పనులు కల్పించాలన్నారు.ఇంకుడు గుంతలు,బోర్‌వెల్ రీఛార్జ్ కట్టడాలు, గుట్టల చుట్టూ కందకాలు వంటి పనులను చేయించడం ద్వారా భూగర్భ జలాలు మెరుగుపడి నీటి సమస్య తీరడానికి దోహదపడుతుందన్నారు. దీంతో కూలీలకు ఉపాధి లభిస్తుందని,ప్రతి ఒక్కరూ బాధ్యతతో గ్రామాల్లో పనులు కల్పించాలని వీబీజీ రామ్‌జీ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పీవీఎస్ రామకృష్ణ శర్మ,గ్రామ సర్పంచ్ ముదిగొండ ఏసు,ఏపీవో గుంటుక వెంకటేశం, ఎంపీవో మధు,పంచాయతీ కార్యదర్శి పెద్దులు,ఉప సర్పంచ్ జక్కుల సత్యనారాయణ,వార్డు సభ్యులు,పంచాయతీ కార్యదర్శులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నెల్లికల్ లిఫ్ట్ నష్టపరిహారం చెక్కుల పంపిణీ



**ప్రజాపక్షం/తిరుమలగిరి (సాగర్) :** నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్‌లో భూములు కోల్పోయిన రైతులకు గురువారం నష్టపరిహారం చెక్కులను నెల్లికల్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో పంపిణీ చేశారు. కృష్ణపట్టి ప్రాంత గ్రామాల సర్పంచుల చేతుల మీదుగా ఆయా గ్రామాల రైతులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా మిర్యాలగూడ ఆర్‌డిఓ ఆఫీస్ అధికారిని హేమ బిందు మాట్లాడుతూ నెల్లికల్ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు కోసం భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందజేస్తున్నామని తెలిపారు.భూసేకరణకు సంబంధించిన పత్రాల పరిశీలన పూర్తయిన వెంటనే మిగిలిన రైతులకు కూడా చెక్కులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో నెల్లికల్ గ్రామ సర్పంచ్ వట్టాల శీను గౌడ్, జాల్ తండా గ్రామ సర్పంచ్ జటావత్ బామిని శర్మన్ నాయక్,పిల్లిగుండ్ల తండా గ్రామ సర్పంచ్ జటావత్ సక్క నాయక్,గోడుమడక సర్పంచ్ నేనావత్ పీక్లీ శ్రీను నాయక్, ఎర్రచెరువు తండా మాజీ ఉప సర్పంచ్ రామావత్ రమేష్ నాయక్,నెల్లికల్ లిఫ్ట్ ప్రాజెక్ట్ ఇంచార్జ్ భరత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యతతోనే రజక వర్గాల అభ్యున్నతి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సమాజంలో రజక వృత్తిదారుల సంక్షేమం, హక్కుల సాధనే ధ్యేయంగా ఐక్యతతో ముందుకు సాగాలని మిర్యాలగూడ పట్టణ రజక సంఘం నూతన కార్యవర్గ సభ్యులు పిలుపునిచ్చారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని జ్యోతిబాపూలే భవనంలో పట్టణ స్టీరింగ్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రజక సంఘం సర్వసభ్య సమావేశాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంఘం అభివృద్ధిని కాంక్షిస్తూ నూతన కార్యవర్గాన్ని సభ్యులందరి ఏకగ్రీవ ఆమోదంతో ఎన్నుకున్నారు. మిర్యాలగూడ పట్టణ రజక సంఘం అధ్యక్షుడిగా ఎర్రబెల్లి దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా కుమ్మరికుంట్ల సుధాకర్, గౌరవ అధ్యక్షుడిగా బండిరాజుల యల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు.అలాగే రజక యూత్ కమిటీ ఏర్పాటు ప్రక్రియను కూడా ఘనంగా పూర్తి చేశారు. యూత్ అధ్యక్షుడిగా బద్దేటి శ్యామ్, ప్రధాన కార్యదర్శిగా చింతల మహేష్‌లను ఎన్నుకున్నారు. ఇదే సమావేశంలో నూతన కార్యవర్గ విస్తరణలో భాగంగా ఉపాధ్యక్షులుగా దొనకొండ వెంకన్న, తుపాకుల తుకారం, జానపాటి వెంకన్న, కోశాధికారిగా అక్కినపల్లి పిచ్చయ్య, సంయుక్త కార్యదర్శులుగా యర్రబెల్లి నాగేశ్వర్, జలనీల రాజశేఖర్, దాసరాజు రామకృష్ణ, సిగపట్ల నవీన్, మహిళా కార్యదర్శిగా జలనీల నాగలక్ష్మిని ఎంపిక చేశారు. అలాగే కార్యవర్గ సభ్యులుగా కోయిలకొండ నారాయణ, రాచూరి రాములు, మొగ్గల లక్ష్మయ్య, బండి వెంకన్నలతో పాటు యూత్ కమిటీ ఉపాధ్యక్షులుగా ఎర్రబెల్లి నాగార్జున, అక్కినపల్లి లింగయ్యలకు వివిధ బాధ్యతలను అప్పగించారు.అనంతరం నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులందరూ కలిసి మిర్యాలగూడ పట్టణంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద పడిన ప్రయాణికుడు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** పట్టణంలోని పెద్ద బండ సమీపంలో గల రైల్వే ట్రాక్ ప్రాంతంలో ప్రమాదవశాత్తు రైలులో ప్రయాణిస్తున్న ప్రయాణికుడు రైలు నుంచి జారి కింద పడిపోయాడు.ఈ ప్రమాదంలో ప్రయాణికుడికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రయాణికుడి ఎడమ కాలు పూర్తిగా రెండు భాగాలుగా తెగిపోయింది.ఇది గమనించిన స్థానికులు వెంటనే 108కి సమాచారం అందించారు.సమాచారం అందుకున్న నల్గొండ పట్టణ 108 అంబులెన్స్ సిబ్బంది హుటాహుటిన ప్రమాద స్థలానికి చేరుకున్నారు.ఘటనా స్థలంలోనే ప్రయాణికుడికి ప్రథమ చికిత్స అందించి మెరుగైన చికిత్స కోసం నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.108 సిబ్బంది ఈఎంటీ కిరణ్, పైలట్ వెంకటయ్యలను స్థానికులు అభినందించారు.



## విద్యార్థులను అభినందించిన ఎస్ఐ

**ప్రజాపక్షం/తిప్పర్తి :** కట్టంగూరు మండలం చెరువు అన్నారం గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా ఎస్‌జిఎఫ్ఐ (స్కూల్ గేమ్స్ ఫడరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో అండర్14 హ్యాండ్ బాల్ పోటీలు జరిగాయి.ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయికి ఎంపికైన తిప్పర్తి మండల విద్యార్థులు ప్రదీప్ రెడ్డి,జస్వంత్.వీరు ప్రస్తుతం నల్లగొండలోని ఎస్ఎస్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ పాఠశాలలో చదువుతున్నారు.ఈ నెల 16, 17, 18 తేదీల్లో మహబూబ్ నగర్ జిల్లాలో జరగనున్న రాష్ట్ర స్థాయి అండర్ 14 హ్యాండ్ బాల్ టోర్నమెంట్‌లో వీరు పాల్గొనబోతున్నారు.ఈ సందర్భంగా తిప్పర్తి మండల ఎస్ఐ రవికుమార్ విద్యార్థులను అభినందించారు.రాష్ట్ర స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికై నల్గొండ జిల్లాకు, తిప్పర్తి మండలానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా హ్యాండ్ బాల్ కోచ్ ఎండి అక్బర్ ఎన్ఐఎస్,సీనియర్ క్రీడాకారులు యూసుఫ్ బాబా,జహంగీర్ బాబా పాల్గొన్నారు.

## వార్డ్ మెంబర్ల మండల ఫోరం అధ్యక్షుడిగా శ్యాంసుందర్ రెడ్డి



**ప్రజాపక్షం/త్రిపురారం :** మండల వార్డ్ మెంబర్ల మండల ఫోరంను గురువారం మండల కేంద్రంలో జరిగిన వార్డ్ మెంబర్ల సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడిగా గోపు శ్యాంసుందర్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్‌గా సైదయ్య,ప్రధాన కార్యదర్శిగా బాల నాయక్, సింగం అంజయ్య,ఉపాధ్యక్షులుగా అవిరెండ్ల రవి,నాగు,సహాయ కార్యదర్శులుగా ఉయ్యాల సైదులు,మహిళా అధ్యక్షురాలిగా బొడ్డు నరసమ్మ, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పడిశాల చంద్రకళ,ప్రధాన కార్యదర్శిగా విజయ,యూత్ అధ్యక్షుడిగా దుర్గప్రసాద్,బొజ్జ అలివేల,వలసాని సైదమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఎన్నికైన సంఘ సభ్యులకు వార్డ్ మెంబర్ల స్టేట్ కమిటీ కన్వీనర్ పోగుల నాగార్జున రెడ్డి నియామక పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## ఆల్ ఇన్ వన్ మెటీరియల్ పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** విద్యార్థులు చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, ఉర్దూ మీడియం విద్యార్థులకు అన్ని విధాలా అండగా ఉంటామని ఏఐఎంఐఎం ఎమ్మెల్సీ మిర్జా రియాజుల్ హసన్ ఎఫంది హామీ ఇచ్చారు. సాలారే మిల్లత్ ట్రస్ట్ ద్వారా ప్రతి ఏటా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని తెలిపారు. ఏఐఎంఐఎం పార్టీ జాతీయ అధ్యక్షులు బారిస్టర్ అసదుద్దీన్ ఓవైసీ సూచనల మేరకు పట్టణంలో బుధవారం సాలారే మిల్లత్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పలు పాఠశాలలకు చెందిన పదవ తరగతి ఉర్దూ మీడియం విద్యార్థినులకు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు దోహదపడే ఆల్ ఇన్ వన్ ఉర్దూ స్టడీ మెటీరియల్‌ను అందజేశారు.ఏఐఎంఐఎం సీనియర్ నాయకులు ముర్తుజా సయ్యద్, అలీమ్ సయ్యద్, ఫరూక్, అడ్వకేట్ రిజ్వానుద్దీన్, ట్రస్ట్ సభ్యులు, ఉపాధ్యాయులు,విద్యార్థినులు పాల్గొన్నారు.





## సాయినాథుడి సన్నిధిలో న్యాయమూర్తి

**ప్రజాపక్షం/నకిరేకల్** :పట్టణంలో నిర్వహిస్తున్న శ్రీ దుర్గా దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా జూనియర్ సివిల్ జడ్జి (ఇన్‌చార్జి) సాయి మేఘన శ్రీ సాయినాథుడిని, దుర్గా మాతను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ట్రస్టు చైర్మన్ తోనుపునూరి శ్రీనివాస్,యాట మధుసూదన్ రెడ్డి, నోముల గోవిందరాజులు ఆమెను ఆలయ మర్యాదలతో సత్కరించారు. ఆలయ పూజారి దుర్గి మురళీధర్‌శర్మ ఆశీర్వచనం అందించారు.

## బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/వేములపల్లి** : మండలంలోని రావులపెంట గ్రామంలో ఐదవ రోజు బతుకమ్మ వేడుకలను గ్రామ సర్పంచ్ చంద్రయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సంస్కృతి,సంప్రదాయాలకు, జీవన విధానానికి బతుకమ్మ ప్రతీక అని కొనియాడారు.అనంతరం మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పల్ల గోవర్ధన్,మాజీ ఎంపీటీసీ నంద్యాల శ్రీరామ్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సైదులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు



**ప్రజాపక్షం/త్రిపురారం** : మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో శ్రీ దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఐదవ రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.అనంతరం మేకల వెంకన్న దంపతులు, నగిరి రామచంద్రయ్య దంపతులు పూజల్లో పాల్గొని భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పులిజాల విష్ణుకుమార్,మేడారపు సత్యనారాయణ, రాంబాబు, నాగరాజు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం చిరస్మరణీయుడు

**ప్రజాపక్షం/కోదాడ:** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం చిరస్మరణీయుడని, ఆయన దేశానికి చేసిన సేవ ఎనలేనిదని బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు ఎస్‌కె నయీం అన్నారు. గురువారం కలాం జయంతిని పురస్కరించుకుని కోదాడలోని ఆయన విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. సీనియర్ నాయకులు పైడిమర్రి సత్యబాబు, కె.బాబు, ఉపేందర్‌గౌడ్, బత్తుల ఉపేందర్, దస్తగిరి, శ్రీనివాస్, రాజు, శ్రీను, సుబ్బారావు పాల్గొన్నారు.



## ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : జిల్లాలో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచార నిరోధక చట్టాని జిల్లాలో అత్యంత పకడ్బందీగా అమలు చేసి, బాధితులకు సత్వర న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. అత్యాచారాల నిరోధక చట్టం అమలు, బాధితులకు అందాల్సిన న్యాయం, పరిహారం, సహాయక చర్యలపై గురువారం కలెక్టరేట్ వీసీ హాల్ నందు ఆయన అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధక చట్టం అమలు, బాధితులకు అందాల్సిన న్యాయం, పరిహారం, సహాయక చర్యలపై, బాధితులకు చెల్లించిన నష్టపరిహారం సంబంధించిన సమగ్ర వివరాలను అధికారులతో చర్చించారు. బాధితులకు పునరావాసం కల్పించడం, ప్రభుత్వ పథకాలను వారికి అనుసంధానించడం, స్పెషల్ కోర్టులలో ఉన్న కేసుల పురోగతిని వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లా ఎస్‌పి కె. నరసింహ, సూర్యాపేట, కోదాడ డిఎస్‌పిలతో కలిసి జిల్లాలో పెండింగ్‌లో ఉన్న పిఓఏ చట్టం కేసుల వివరాలు, ధర్యాప్తు పురోగతి, కోర్టు ప్రొసీడింగ్స్ సంబంధించిన పూర్తి సమాచారాన్ని కమిటికి నివేదించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్‌ఓ ప్రేమ్‌రాజ్, ఎస్‌సి సంక్షేమ అధికారి లత, ఇడి ఎస్‌సి కార్పోరేషన్ ఉపేందర్ రావు, సూర్యాపేట, హుజూర్‌నగర్, కోదాడ ఆర్‌డిఓలు వేణుమాధవ్, శ్రీనివాసులు, సూర్యనారాయణ, సిపిఓ కిషన్, గిరిజన సంక్షేమ అధికారి పార్థసారథి, జిల్లా ఉద్యానవన అధికారి నాగయ్య, డిఎస్‌ఓ మోహన్‌బాబు, కమిటి సభ్యులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొన్నారు.



## నల్లగొండ ఆఫీసర్స్ క్లబ్‌లో బతుకమ్మ సంబరాలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** నల్లగొండ ఆఫీసర్స్ క్లబ్ లో బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. క్లబ్ ఫ్యామిలీ మెంబర్లు, చిన్నారులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సతీమణి బడుగు శ్రావణి చంద్రశేఖర్, మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రావణి చంద్రశేఖర్ మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ ఎంతో పవిత్రమైన పండుగ అని, రకరకాల పూలతో గౌరమ్మను ప్రతిష్ఠించి భక్తి శ్రద్ధలతో కొలుస్తారని అన్నారు. జిల్లా ప్రజలకు బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఇంత చక్కటి వాతావరణంలో బతుకమ్మ వేడుకలు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గుమ్మల జానకి మోహన్ రెడ్డి,పెరిక స్వాతి,టి.సుధారాణి, గోలి రజిని,మర్రెడ్డి ప్రవళిక,సంతోషి,స్వాతి,డాక్టర్ సుచరిత,రాణి,మంగ, బండ ఉమా,కుసుమ,శ్రీనిధి, హరిత,క్లబ్ సభ్యులు గోలి అమరేందర్ రెడ్డి,కే లక్ష్మీనారాయణ,కొప్పుల సుధాకర్ రెడ్డి,యాదగిరి రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వినోబా రెడ్డి,విజయ్ కుమార్,దయాకర్ రెడ్డి,రామలింగం,మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ముత్యం రెడ్డి,భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యమ నిరుద్యోగ కళాకారుల కన్నీటి దీక్ష

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ ఉద్యమ కళాకారులకు సాంస్కృతిక సారథిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ కుమార్ డిమాండ్ చేశారు.తెలంగాణ ఉద్యమకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పందిరి సైదన్న ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ ముందు శాంతియుత నిరాహార దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పాలన ప్రభుత్వం ఎన్నికల ముందు పెట్టిన మేనిఫెస్టోలో 96వ క్రమ సంఖ్యలో ఉద్యమ నిరుద్యోగ కళాకారులకు ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చిందని,ప్రజా ప్రభుత్వం వచ్చి మూడేళ్లు గడిచినా ఇప్పటికీ కాలయాపన చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నకిరేకంటి కిరణ్ కుమార్ మాట్లాడుతూ.. తమకంటే సీనియర్ కళాకారులను కోటి నజరానాతో గౌరవించారని, కానీ తమను మాత్రం ఈ ప్రజా పాలన ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పేరాల యాదగిరి,కలకొండ శ్రీనివాస్,కోడి భీమ్ ప్రసాద్, కందుకూరి సుదర్శన్, వేముల శ్రీనివాస్, వనం లింగయ్య, నకిరేకంటి వేణు, మేదరి కిరణ్ కుమార్, వల్లంపట్ల అబ్రహం,కంచి శ్రీనివాస్, కోట వీరస్వామి,వేముల హరికృష్ణ,నిరసన మెట్ల పరమేష్,పొట్టేపాక అంజయ్య పాల్గొన్నారు.



## ఆన్‌లైన్‌లో నమోదు

**ప్రజాపక్షం/మునగాల:** ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటును ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కోరుతూ గురువారం మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని కొక్కిరేణి, తిమ్మారెడ్డిగూడెం, గణపవరం, నర్సింహాపురం గ్రామాల్లో యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యువతకు అవగాహన కల్పించారు. ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమరెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కోదాడ యువజనకాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు మహ్మద్ అబ్దుల్ అజీమ, మండల యూత్ అధ్యక్షులు తక్కెళ్లపాటి సాయి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోటు అశోక్, కాసర్ల కోటేశ్వరరావు, నవీన్‌రెడ్డితో ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు పాల్గొన్నారు.



## ఆర్‌టిసి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను పురస్కరించుకొని నల్లగొండలో టీజీఎస్‌ఆర్‌టిసి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు.గురువారం బస్సు డిపో గ్యారేజీలో నిర్వహించిన ఈ వేడుకల్లో ఆర్టీసీ అధికారులు,మహిళా ఉద్యోగులు పాల్గొని బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేనేజర్ నర్సింహా,డిపో మేనేజర్ లావణ్య,అసిస్టెంట్ మేనేజర్ హుస్సేన్, గ్యారేజీ ఇన్‌చార్జి ఎన్.సత్యంతో పాటు మహిళా కార్మికులు ఎల్లమ్మ,లూర్దమ్మ,బి.శంకరమ్మ,రేణుక,శశికళ,విజయ,సరస్వతి, లింగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించినట్లు తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని 35వ వార్డులో కౌన్సిలర్ జ్యోతి శ్రీవిద్యకరుణాకర్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిష్టించిన శ్రీదుర్గాదేవి అమ్మవారిని ఆయన దర్శించుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూర్యాపేట నియోజక వర్గ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అభివృద్ధితో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవాల సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.

## ప్రజలంతా భాగస్వాములు కావాలి




**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సూర్యాపేటకు బుల్లెట్ ట్రైన్ సాధించడంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని ప్రముఖ డాక్టర్ 18వ వార్డు కౌన్సిలర్ వూర రామ్మూర్తి యాదవ్ కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ రైతుబజార్ విగ్రహం వద్ద సూర్యాపేట బుల్లెట్ ట్రైన్ సాధన సమితి ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలో యాదవ విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించిన అనంతరం రిలే దీక్షలో ఆయన మాట్లాడారు. కొన్ని ఏళ్లుగా సూర్యాపేటకు రైల్వే మార్గం రావాలని ప్రజల కలలను నిర్వీర్యం చేసేలా ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో యాదవ విశ్రాంత ఉద్యోగులు భయ్యా మల్లికార్జున్, దాసరి వెంకన్న, హమీద్‌ఖాన్ పాల్గొన్నారు.

## ఘనంగా దేవి శరన్నవరాత్రుల



**ప్రజాపక్షం/త్రిపురారం:** మండల కేంద్రంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలను భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నారు. ఐదవ రోజు అమ్మవారు లలిత త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అనంతరం 2000 మం దికి అన్న వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సం ఘం గౌరవ సలహాదారుడు మంచి కంటిసుధాకర్, పోలిశెట్టి రామకోటయ్య,గౌరీ వెంకటేశ్వర్లు, నరేష్, కోటేష్, ఆదినారాయణ, యాదగిరి, సాయి,నరేందర్, గోపి,ప్రసాదు,అశోక్ పాల్గొన్నారు.